బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తాం

ఇందిరమ్మ దేవేందర్

కందుకూరు, జూన్ 16 : బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, దాసర్లపల్లి ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో పరాజయం అయినంత మాత్రాన అధైర్యపడవద్దని, గ్రామస్థాయి నుంచి నాయకులు పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి



కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నవారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తాను 40 ఏండ్లుగా పార్టీలో కొనసాగుతున్నానని..చాలా మంది పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ వీడి మళ్లీ పార్టీ అధికారంలోకి రాగానే వచ్చి నామినేటెడ్ పదవులు దక్కించుకోవాలని చూస్తున్నారన్నారు. సేవలను గుర్తించి అవకాశం కల్పించాలని కోరారు.

- ఆర్కేపురం

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

కందుకూరు, జూన్ 16 : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. కందుకూరుకు చెందిన కొమ్మగాల్ల జ్యోతి అనారోగ్యానికి గురై దవాఖానలో చేరారు. దవాఖాన ఖర్చులు లేకపోవడంతో ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డిని ఆశ్రయించడంతో విషయాన్ని సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముందస్తు చికిత్స కోసం ఆమె రూ. 1.20లక్షల మంజూరు చేసి ఎల్వోసీని బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్ రెడ్డి,బాలయ్య, బాధితులు పాల్గొన్నారు.



కందుకూరు : ఎల్వోసీ అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సీఎం ఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం : ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీకి చెందిన రమణి మోకాళ్ల నొప్పులతో బాధపడుతోంది. ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నది. ఆమెకు రూ. లక్ష ఎల్వోసీ మంజూరయ్యింది. ఆ చెక్కును ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. సరైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మధుసాగర్, రాకేశ్ ఠాకూర్ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

జిల్లెలగూడలో బాంబే సర్కస్..

30 ఏళ్ల తర్వాత నగరంలోని ఆసియాలోనే అతిపెద్ద బాంబే సర్కస్ కొలువు దీరింది. ఈ నెల 15న జిల్లెలగూడలో గ్రేట్ బాంబే సర్కస్ ప్రారంభమైనట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సర్కస్ నందు అద్భుతమైన విన్యాసాలతో సందర్శకులను అలరిస్తూ వినూత్న అనుభూతిని కలిగిస్తుందని, కుటుంబ సమేతంగా అందరూ కలిసి వీక్షించే విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. దేశీయ, విదేశీ కళాకారులతో అద్భుతమైన విన్యాసాలు స్టంట్లు, జోకర్లతో కడుపుబ్బ నవ్వించే విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఇంటిల్లీపాది వచ్చిన వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు షోలు ఉంటాయని, తిరిగి రాత్రి ఏడు గంటలకు మరో మూడు ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు.

– సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ)

అన్నదానం..మహాదానం

గాంధీ దవాఖాన వద్ద అన్నం వడ్డిస్తున్న పెద్ది శంకర్

ఆర్కేపురం, జూన్ 16 : అన్నార్థుల ఆకలి తీర్చడమే రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ గాంధీ దవాఖాన వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పెద్ది శంకర్ మాట్లాడుతూ.. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో ప్రస్తుతం మతిస్థితిమతం కోల్పోయినవాళ్లు 50 మంది ఉన్నారని, ఎవరైనా పెండ్లి రోజు, పుట్టిన రోజుతో పాటు మరేదైనా శుభకార్యాలు జరుపుకోవాలంటే రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌లో జరుపుకోవచ్చని తెలిపారు.

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ అఖిల భారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి బాలకృష్ణ గురుస్వామి, అడ్వకేట్ వినోద్ కుమార్ చాదర్‌ఘాట్ ఎస్సైని కలుసుకుని గోవుల తరలింపు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గో రక్షకుడు రామ్‌కుమార్ జోషి, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు రవి, హిందూ ధర్మ రక్షకుడు బండారి, నర్సింహ, మల్లేశ్ గౌడ్, రాఘవేందర్, మైథిలి ఉన్నారు.

- చాదర్‌ఘాట్

కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభం

సైదాబాద్ కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు బాలుర ఆశ్రమంలో ఆదివారం కంప్యూటర్ శిక్షణా తరగతుల కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ సదానంద, ఫ్యాకల్టీ కార్తీక్, కరుణశ్రీ సేవా సమితి అధ్యక్షులు సత్యమూర్తి, వెంకటేశ్వరావు, మాణిక్‌రావు, వెంకట్‌రెడ్డి, శంకర్ గౌడ్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

- సైదాబాద్

బక్రీద్‌కు సర్వం సిద్ధం..

బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే ప్రార్థన(నమాజ్)ను పురస్కరించుకొని సైదాబాద్ ఉజాలా షా –ఈద్గా మైదానంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, శానిటేషన్, పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. టెంట్లు, చలువ పందిళ్లు, కూలర్లు, నీటి క్యాన్లను అందుబాటులో ఉంచారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా బారీకేడ్లు పెట్టారు. మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్లు ఇక్కడే ప్రార్థనలు చేస్తుండటంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్ పర్యవేక్షణలో ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు.

- సైదాబాద్

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, జూన్ 16 : విద్యార్థులు వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు విద్యావేత్తలు అన్నారు. బాగ్ లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల కోసం ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ప్లేస్మెంట్ డ్రైవ్‌ని ఆదివారం నిర్వహించింది. విద్యావేత్త రూప విద్యార్థులకు సూచనలు చేశారు. కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ నాగరాజు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ చాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

కార్పొరేటర్ లచ్చిరెడ్డితో వీరాంజనేయ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, జూన్ 16 : కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. వీరాంజనేయ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి, కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, రామయ్య, సుధాకర్ రావు, రహీం, బాషా, శివశంకరయ్య, బాబు, రమేశ్, ఫణిందర్ పాల్గొన్నారు.

వరదనీటి కాల్వ పనులు పూర్తి చేయాలి

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పనులను ఆదివారం కార్పొరేటర్ జంగం శ్వేత, ఎస్ఎన్‌డీపీ ఈఈ రోహిణి పరిశీలించారు. సింగరేణికాలనీ, ఆదర్శనగర్‌ల్లో కొనసాగుతున్న బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనుల వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, ఎస్ఎన్‌డీపీ డీఈ కనకయ్య, ఏఈ భరత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

- సైదాబాద్

గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

మల్కాజిగిరి ఎంపీ ఈటలను కార్పొరేటర్ పవన్‌కుమార్‌తో కలిసి సన్మానిస్తున్న కొత్తపేట డివిజన్ ప్రజలు

ఎల్బీనగర్, జూన్ 16 : మల్కాజిగిరి నుంచి తనను గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ ఎంపీ ఈటల అన్నారు. ఆదివారం కొత్తపేట పరిధిలోని ఈషా కన్వెన్షన్ హాల్లో కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డితో కలిసి హాజరైయ్యారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్‌లోని పలు కాలనీల అధ్యక్షులు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేశ్‌కుమార్, నాయకులు సందర్‌నారాయణ, జంగారెడ్డి, అశ్విన్‌సింగ్, వజీర్‌కుమార్, ఉపేందర్‌సింగ్, శివచారి, తోట మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

నియోజకవర్గాల రూపురేఖలు మారుస్తా

మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల

హయత్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల, చిత్రంలో హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

మన్సూరాబాద్, జూన్ 16 : పార్టీలు, రాజకీయాలకతీతంగా పరిపాలనను కొనసాగిస్తూ అన్ని నియోజకవర్గాల రూపురేఖలు మారుస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి పెద్దచెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకున్నారు. ఈటల మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీని ఇచ్చిన ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు జవాబుదారీగా పని చేస్తానన్నారు. నాగోల్ డివిజన్ పరిధి శుభం కన్వెన్షన్ హాల్లో కార్పొరేటర్ చింతల అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, నాయకులు కుంట్లూరు వెంకటేశ్ గౌడ్, వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హయత్‌నగర్ : ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల అన్నారు. ఆదివారం హయత్‌నగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ ఈటల మాట్లాడుతూ.. మల్కాజిగిరి సెగ్మెంట్‌ను అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్బీనగర్ కన్వీనర్ కోట రవీందర్, సీనియర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘి అశోక్, గోవిందచారి, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్యవర్గ సమావేశం

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యుల మొదటి కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీరామచంద్ర మూర్తి, ప్రేమ్‌కుమార్, ఉప్పల రవీందర్, శ్యామ్‌ప్రసాద్, శుభకుమార్, శంకర్, పబ్బా రాజు, లక్ష్మణ్ ఉన్నారు.

- బడంగ్‌పేట్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కందుకూరు, జూన్ 16 : రాచులూరు జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో 2004-05 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఆదివారం సీతారామశాస్త్రి ఫంక్షన్ హాల్‌లో సమావేశమై అలనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, కృష్ణ, నర్సింహ, పాండురంగా రెడ్డి, లక్ష్మీనారాయణ, లతామంగేష్కర్, శ్రీదేవి, మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన

సుల్తాన్‌బజార్, జూన్ 16 : యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన పర్యవేక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్‌తో కలిసి కేంద్రంలో జరుగుతున్న పరీక్షా విధానాన్ని ఆమె పర్యవేక్షించారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులకు అన్ని వసతులు కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ కళాశాల సెంటర్‌లో మొత్తంగా 124 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సింది ఉండగా 77 మంది అభ్యర్థులు హాజరయ్యారని అన్నారు. ఇదిలా ఉండగా కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రం వద్ద సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కేంద్రంలో పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులను పూర్తి స్థాయి పరీక్షించిన అనంతరమే అనుమతించారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన

కొండాపూర్, జూన్ 16 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో ఢిల్లీకి చెందిన నృత్యకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు నాగజ్యోతి, సీతా నాగజ్యోతిల శిష్య బృందం 'కూచిపూడి దర్పణం' పేరిట ప్రదర్శించిన పలు నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శన ల్లో స్వరజతి, వాణికి వందనం, దశావతారం, ఔరశబ్దం, తులసీదాస్ కీర్త న, కొలువైతివా, బృందావన సాగ రం థిల్లాన అంశాలను కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ప్రొఫెసర్ టీజీ రూప, సాయి శిరీషా, శృతి, శ్రియ శేషాద్రి, కావ్య గోపాల కృష్ణ, రుద్ర వైష్ణవికరణం, శివాణి, కీర్తన సుబ్రహ్మణ్యం, సాయి యుక్త, పీ చార్వి, శ్రీ మేఘ, శ్రీ మన స్వి, చరిత పాల్గొన్నారు.

సంక్షోభంలో ప్రభుత్వ విద్యారంగం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

చిక్కడపల్లి, జూన్ 16 : దేశంలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో ఉందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వి.పి.సాను అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర పీనరీ సమావేశాలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.పి.సాను మాట్లాడుతూ.. ఎన్టీ సంస్థ నిర్వహించే నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ బీజేపీ పాలిత రాష్ట్రలోనే జరిగిందన్నారు. నిర్వాహన వైఫల్యాలు బహిర్గతమయ్యాయని తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైందని కానీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరని, సమస్యలన్నీ పేరుకుపోయినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నూతన విద్యాసంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడంలో గందరగోళం నెలకొందన్నారు. మండలాల్లోని పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందలేదని, మరోపక్క యూనిఫామ్‌లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరత తీవ్రంగా వేదిస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.వీరభద్రం, రమ్యలు అధ్యక్షతన వహించిన సమావేశంలో రజనీకాంత్, ఎం. మమత, కిరణ్, వీరభద్రం, అశోక్ రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, ఎస్. రజనీకాంత్, బి. శంకర్, సంతోష్, రాథోడ్, కె. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.